ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.06.2025 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు సచివాలయం వద్ద వెయ్యి మంది రైతులతో రైతు భరోసా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.
2. ఈ మధ్యాహ్నం జరిగే మంత్రిమండలి సమావేశంలో కొత్త క్రీడా విధానం ఆమోదంతో పాటు, పలు అంశాలపై చర్చ జరగనుంది.
3. మధ్య ప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభాన్ని తెలంగాణ ప్రభుత్వం చురుగ్గా పర్యవేక్షిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.
4. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**CABINET MEETING**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్మించబోయే బనకచర్ల ప్రాజెక్టు, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, నూతన క్రీడా విధానం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, భూ భారతి చట్టం అమలుతో పాటు పలు కీలక అంశాలపై ఈ భేటీలో మంత్రులు చర్చించే అవకాశం ఉంది.

డెస్క్

RYTHU BHAROSA

రైతు భరోసా నిధుల పంపిణీలో రికార్డు సృష్టించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 67 లక్షల మంది రైతుల ఖాతాల్లో 8 వేల 284 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. ఈ రోజు 15 ఎకరాల వరకు మరో 513 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడేండ్లలో రైతు భరోసా కింద తొమ్మిది రోజుల వ్యవధిలో ఇంత డబ్బు రైతుల ఖాతాల్లో జమ చేయడం ఒక రికార్డని మంత్రి తెలిపారు. రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతం కావడంపై రేపు సచివాలయ సమీపంలో వెయ్యిమంది రైతులతో సదస్సు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

డెస్క్

TS GOVT NOTE

తెలంగాణ ప్రభుత్వం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభాన్ని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభావిత ప్రాంతాల నుండి తిరిగి వస్తున్న తెలంగాణ పౌరులకు అవసరమైన సహాయ సహకారాలు అందచేస్తున్నామని

పేర్కొంది.  ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఇప్పటికే హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, ఇరాన్, ఇజ్రాయెల్ నుండి ఢిల్లీకి చేరుకుంటున్న విద్యార్ధులను వారి స్వస్థలాలకు సురక్షితంగా చేర్చడం జరుగుతుందని తెలిపింది.

(DESK)

ఏఐసిసి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ లో జై బాపు – జై భీమ్, జై సంవిధాన్ కో-ఆర్డినేటర్లు సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఏఐసిసి ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా గత తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.

డెస్క్

వరంగల్

క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతోందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఈరోజు ఆయన కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలను పర్యటించి, స్థానికులతో సమస్యలపై చర్చించారు. నగరంలో పారిశుద్ధ్యంతో పాటు, ఇతర అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. పొడి చెత్త సేకరణతో పాటు, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి,

నగరాన్ని పరిశుద్ధమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని చాహత్ బాజ్ పాయ్ చెప్పారు.

పిటిసి వరంగల్

MANCHIRYALA

ఈ నెల 29 న కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తారని పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభిస్తారన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు నూతన శకం ప్రారంభం అయిందని తెలిపారు.

(PTC)

BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

SURYAPET

రైతు భరోసా పథకం కింద సూర్యాపేట జిల్లాలో 2 లక్షల 76 వేల 787 మంది రైతుల ఖాతాలలో 327 కోట్ల రూపాయలు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం నిధులను రైతులు కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే వాడుకోవాలని ఆయన సూచించారు.

(PTC)

రాజన్న సిరిసిల్ల

బిజెపి వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లా అంతటా ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గోపి – శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 370 ఆర్టికల్ రద్దు, మేకిన్ ఇండియా కోసం పరితపించిన నాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అన్నారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

YADADRI

జన సంఘ్ వ్యవస్థాపకులు, మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని (బలిదాన్ దివస్) సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నేతలు నివాళులు అర్పించారు. జిల్లాలోని ఆలేరు, భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ పట్టణాలలో డాక్టర్ ముఖర్జీ చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించారు.

(PTC)

SIRICILLA

డ్రగ్స్ ను నిర్మూలించి , భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై సిరిసిల్ల పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

సౌండ్ బైట్....ఎస్పీ మహేష్ బి గితే

(PTC)

OLYOPIC DAY

ఒలింపిక్స్ లో తెలంగాణ ప్రతిభను కనబరచడానికి కృషి చేయాలని ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ డే వేడుకలు నిర్వహించారు. 14 ప్రాంతాల నుంచి ఒలింపిక్ రన్ ద్వారా విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ఈరోజు జరిగే క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కొత్త క్రీడా పాలసీకి ఆమోదం తెలపనుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ...నూతన క్రీడా విధానం ద్వారా క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు.

డెస్క్

ASIFABAD

క్రీడల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఒలంపిక్ డే రన్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా  మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక, సమర్థతను పెంచుతాయన్నారు.

బైట్... కలెక్టర్  వెంకటేష్ దోత్రే

(PTC)

**TS RAINS**

రాష్ట్రంలో ఈరోజు, రేపు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని

పేర్కొంది. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇప్పటికే హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉందని, సాయంత్రం లేదా రాత్రి సమయంలో వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

డెస్క్

గద్వాల్

జిల్లాలో దివ్యాంగులకు నూతన సర్టిఫికేట్ రెన్యువల్ కు సదరన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు గద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రోజు నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు ఈ క్యాంపులో దివ్యాంగులను ధృవీకరించి, కొత్తగా సర్టిఫికేట్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పిటిసి జోగులాంబ గద్వాల్